
# దైవోపహతులు

మామునూరు శంకర్



"సార్, టెలిగ్రాం!" అంటూ రాత్రి పదకొండు గంటల సమయంలో పోష్టుమేన్ పిలుపు వినగానే వెంటనేవచ్చి తలుపులు తీసి టెలిగ్రాం చేతి కందుకొని గబగబా ఓపెన్‌చేసి చూశాడు మిల్లు గుమాస్తా జగన్నాధం.

"ఫాదర్ ఎక్స్‌పయర్డ్ స్టార్ట్ ఇమ్మీడియట్లీ" అమంది, వెంటనే పమ్మెటతో తన గుండెల్ని బద్దలుగా చితుకకొట్టినట్లుగా ఫీలయ్యాడు.

ఒక్కసారిగా "నాన్నా! ఎంత మోసం చేశావ్ నాన్నా! అనుక్షణం మామేలుకోరి మాకోసమెన్నో మువ్వతిప్పలూ పడ్డావ్. కనీసం అవసానకాలంలో నైనా ఒక్కమాటేనా చెప్పకుండా మాకందరికీ కను మరుగై పోయావేం నాన్నా!! మమ్మల్నందర్నీ దిక్కులేని పక్షులుగా చేశావ్. ఇక మే మెలా బ్రతకాలి నాన్నా!!" అంటూ చేతిలోని టెలిగ్రాం కాగితాన్ని నలిపివేస్తూ విపరీతంగా కన్నీరు కార్చేశాడు జగన్నాధం.

"అదేంటండీ మరీ అంతలా బాధపడుతారు. రేపోమాపో మనంకూడా అదేదార్నేగా పోవాల్సి వాళ్ళం! అయినకూడా వయసయిన మనిషేగా! గతించినదాన్ని గురించి ఇక బాధపడటం కేవలం మన అవివేకానికి రంగులద్దాలవుతాయి. ఇక బాధపడి ప్రయోజనం లేదు, వూరుకోండి" అంటూ భర్త నూరడించింది సుభద్రమ్మ.

"సుభద్రా! మనం తెల్లవారి మొదటిబస్సుకే వెళ్ళాల్సొంటుంది. ప్రయాణానికి కావలసిన గుడ్డలూ గట్రా ఇప్పుడే సర్దుకో, నేను మన వడ్డీల భుజంగం దగ్గరికెళ్ళి చార్జీలకూ, పై ఖర్చులకూ కావాల్సిన డబ్బులు అప్పుగా తీసుకొనివస్తా" అంటూచెప్పి వెంటనే వెళ్ళిపోయాడు జగన్నాథం.

"భుజంగంగారూ భుజంగంగారూ!!" అతి భయంగా హీనస్వరంతో మెల్లిగా తలుపులు తడుతూ పిలవాడు జగన్నాథం.

"ఎవడ్రావాడు? సమయం సందర్భం అంటూ లేకుండా ఇష్టానుసారంగా వచ్చి ప్రొద్దుకాని పొద్దులో నిద్దుర చెడగొటటమేం? ఈ భుజంగం గారితో మాటాడాలంటే వేళాపాళా వుండక్కర్లేదను కున్నావా?" విపరీతంగా గొణుగుతూ విసుగ్గావచ్చి తలుపులు తీశాడు భుజంగం.

ఎదురుగుండా అతి దీనంగా నించున్న తన పాతఖాతాదారు జగన్నాధాన్ని చూడగనే చింత నిప్పులు త్రొక్కినవాడల్లే "ఛ రామేశ్వరం పోయినా శనీశ్వరం పోలేదన్నట్లు ఎక్కడి శని గాడివి దాపురించావయ్యా. వేళా పాళా లేకుండా వచ్చి దబీ! దబీ! మని తలుపులలా బాదేస్తున్నావే ఏ కేమేనా బుద్ధుందాంట! అయినా శనిగాడిలా ఇప్పుడెందుకు దాపరించావ్?" నానా చీవాట్లూ పెడుతూ పలకరించాడు ధనపతి భుజంగం.

ఆ చీవాట్లతోనే కంపరమెత్తిపోయిన జగన్నాధానికి ఏమి మాటాడాలోకూడా దిక్కుతోచక, "క్షమించండి భుజంగంగారూ! మా నాన్నగారు కాలమయి పోయినట్లు ఇప్పుడే టెలిగ్రామొచ్చింది. ఊరి కెళ్ళాలంటే చేత ఒక్క రాగి పైసకూడాలేదు. మీ కాళ్ళు పట్టుకుంటానుగాని దయచేసి ఓ వంద రూపాయలు సాయం చేయండి బాబూ!" అంటూ విపరీతంగా కన్నీరు కురిపించాడు జగన్నాథం.

ఛీ! ఛీ!! ఇక చాలించవయ్యా నీ సోది. పాత బాకీ 8 వందలదే ఏమి తేలక ఛస్తుంటే పైగా ఆ బాకీకి తోడుగా వడ్డీ అడిగేందుకు వచ్చాడట మొనగాడు. పైసలంటే చెట్లకు కాశాయనుకున్నావా ఏంటి! అడిగేందుకయినా కాస్త బుద్ధి వుండాలయ్యా ఇక చాల్లే ఫో." అంటూ కటుగ్గా మొహాన వూసి నట్టేశాడు ఆ ధనపతి

"మీరేమన్నా ఇప్పుడు మాత్రం కాదనకండి భుజంగంగారూ! కాదనకండి ఇదిగో ఇవి చేతులు కావు కాళ్ళు" అంటూ నిజంగా భుజంగం కాళ్ళు పట్టేసుకుని వలవలా ఏడుస్తూ కారిన కన్నీటితోనే కాళ్ళు కడిగేశాడా ధనపతికి.

"ఇక చాలించవయ్యా మహా ఏడిశావ్‌గాని. ఇదిగో ఆఖరుసారిగా చెబుతున్నా. ఇంకోమారిలా వచ్చావంటే నిజంగా నేను మనిషిగా ప్రవర్తించను. ప్రస్తుతం తీసుకోబోయే బాకీ వందా . పాతబాకీ ఎనిమిదొందలూ కలిసి సాధ్యమయినంత త్వరలో నాకు ముట్టజేయాలి. లేదా ఇక నీ పరువు గంగపాలు చేసేస్తానంతే!!" అని గట్టిగా హెచ్చరిస్తూ లోనికెళ్ళి చీకటికొట్టులోని బీరువాలో పదిలంగా దాచిన పాత పదిరూపాయలకాగితాలు ఎనిమిదింటిని మరీమరీ లెక్కెట్టి తీసుకొనివచ్చి జగన్నాధానికిచ్చాడు.

ఓ మారు లెక్కెట్టుకున్నాడు జగన్నాథం. కాని ఎనభై రూపాయలే వున్నాయ్. ఒక్కసారిగా నివ్వెర పోతూ "అదేంటండీ భుజంగంగారూ! మరీ ఇంత దారుణమయిపోతే మేమెలా బ్రతకాలో చెప్పండి. నూటికి ఇరవై రూపాయల వడ్డీ ప్రకారం బజారులో ఎవ్వరేనా తీసుకొంటూన్నారేమో మీరే ఒక్కమారు చెప్పండి. ఎప్పటిలాగే పది హేను రూపాయలే పట్టుకుని ఆ అయిదురూపాయలూ ఇవ్వండి భుజంగంగారూ!" మనసుండబట్టక గబుక్కున అనేశాడు జగన్నాథం.

"మహా చెప్పొచ్చావు కాని నోర్మూసుకొని పోవయ్యా. వెనుకటికిల్లాగే దారినపోయే నీలాంటి దానయ్యను పిలిచి పిల్లనిస్తాం పెళ్ళిచేసుకో అంటే మీ కులగోత్రాలేంటి! అని అడిగాడట. కష్టకాలంలో ఏదో ఈ మాత్రం కాసులయినా అదుకున్నందుకు సంతోషించవయ్యా. ఇక అతిగా వాకుండా ఇక్కణ్ణుంచి వెళ్ళు" అంటూ వీపుమీద చేయేసి జగన్నాథాన్ని బయటికి నెట్టేస్తూ ధభీమని తలుపులు బిడాయించాడా ధనాంధపతి భుజంగం.

ఇక చేయునదిలేక తిరుగుమొఖంతో కాళ్ళీడ్చుకొంటూ ఇంటికివచ్చి "సుభద్రా, సుభద్రా!!"

మెల్లిగా తలుపులు తడుతూ పిలిచాడు.

"వస్తున్నానండీ" అంటూవచ్చి తలుపులు తీసిందావిడ.

"ఇంకా పడుకోలేదా సుభద్రా!" ఆగదిలోని చీకటిని కొంతకొంతగా వేరుచేస్తూ ఆమె పడక దగ్గరే మిణుకు మిణుకుమంటూ నీరసంగా వెల్గుతోన్న లాంతరును చూస్తూ ప్రశ్నించాడు జగన్నాధం.

"లేదండీ మీ రెండు చొక్కాలూ భుజంమీద కాస్త చిరిగి పోయాయి. వాటిని కుట్టుకొంటూ కూర్చున్నాను" అంది సుభద్రమ్మ.

"ప్చ్! భగవంతుడికింకా మనమీద దయకల్గలే దెందుకో సుభద్రా! ఎన్నేళ్ళయినా యీ పాడు పేదరికం మళ్ళీ అట్టే పట్టి పీడిస్తోంది. అసలీ పాడులోకంలో నేనెందుకు జీవిస్తోన్నానో నాకే అర్ధం కావటం లేదు" అంటూ బాల విచారపడ్డాడా పూర్ ఫెలో.

తమ బాబు శ్రీ పతితోకూడా జగన్నాథం దంప తులు తెల్లవారగనే లేచి మొదటి బస్సుకే వెళ్ళి పోయారు.

జగన్నాథాన్ని చూడగనే "బాబూ జగన్నాథం! హా! హా! హో!!! మీ నాన్న మనందర్నీ మోసం చేసి వెళ్ళిపోయారు బాబూ!! మోసంచేసి వెళ్ళిపోయారు. ఇక నాకు దిక్కెవ్వరు బాబూ!!! నాకు దిక్కెవరూ?" అంటూ జగన్నాథం భుజాల మీద చేతులువేసి అతని హృదయానికి తలవాన్చి వలవలా ఏడ్చేసింది అక్కడే శవం ప్రక్క కూర్చుని వున్న జగన్నాధం పినతల్లి మాణిక్యమ్మ.

"పిన్నీ! ఇక బాధపడకు ఏడ్చి మనం సాధించే దేమీ లేదు. బాధపడకుండా ముందు మనకర్తవ్యం చూసుకోవాలి" అని ధైర్యం చెబుతూ అప్పటి కప్పుడే చేయాల్సిన ఏర్పాట్లనీ చేస్తూ కార్యం ముగించేశాడు.

పదమూడవరోజు ఉదయాన్నే లేచి "పిన్నీ! ఇక మే మెళ్తాము, మన విశ్వనాధాన్ని కూడా ఇప్పుడు మాతోనే తీసుకెళ్ళి అక్కడే చదువ్వాంటా చెప్పించి ఏదేనా చిన్న ఉద్యోగంలో చేర్పేందు కేర్పాటు చేస్తామంటూ" ధైర్యం చెప్పి తమ్ముడు విశ్వనాధాన్ని కూడ తమతోనే తీసుకెళ్ళరు.

జగన్నాథం, విశ్వనాథాల మధ్య గల సోదర సంబంధాన్ని గురించి గతాన్ని ఓమారు జ్ఞాపకం చేయాల్సొంటుంది.

* * *

ముప్పయి సంవత్సరాలు రివిన్యూ డిపార్టు మెంటులోని తన గుమాస్తాగిరి సర్వీసులో ఎల్లాంటి రిమార్కూ లేకుండా రిటైరయి పింఛను పుచ్చు కున్నవారి లిస్టులో క్రిష్ణయ్యగారి పేరే తొట్టతొలుత చెప్పుకోవాల్సొస్తుందేమో. అందుకు కారణాలంటూ లేకపోలేదుకూడా. ఏ ఒక్కరితోగాని ఓ పైసా కూడా బరువు (లంచం) క్రింద పుచ్చుకున్నాడని వేలెట్టి చూపేవాడే లేడనటం సత్యదూరం కాని వాక్కు.

ఆ కాలానికి కరణం కేశవయ్య పేరు చెబితే "ఆయన కేంటండీ! అదృష్టవంతుడు. కలిగిన ముగ్గురు కుమార్లూ మూడు మాణిక్యాలే" అంటూండే వారు మామునూరి గ్రామస్తులంతా. కేశవయ్యగారి సంతానంలో ద్వితీయుడు క్రిష్ణయ్య. ఇక తెలివి తేటల్లో అద్వితీయు డనటంలో అతిశయోక్తి ఏమీ లేదు. నేటి రోజుల్లాగ "రెక్ - ఆర్ - చెక్" వస్తు తలేవీ లేకుండా ఆ రోజుల్లో అతి సునాయాసంగా ఉద్యోగాలు దొరకుతూండటం మన కందరికీ విదితమే.

చదువుల తర్వాత ముగ్గురు కుమార్లూ ఉద్యో గాల్లో చేరాక వారందరికీ తగు సంబంధాల్లోనె పెళ్ళిళ్ళు చేసి శాశ్వతంగా యీ లోకానికి దూరమై పోయారు కరణం కేశవయ్య.

పాపం! మూడు ముళ్ళు పడ్డ మూడవ యేటనే క్రిష్ణయ్యపాలిటి కాలం కాటేసింది. మగ బిడ్డను కన్న శారదమ్మ పురిటిరోజున్నే పుడమిని కలిసిపోయింది.

* * *

"రంగమ్మా! రంగమ్మా!!" దీనంగా తలుపులు తడుతూ పిలిచాడా యర్ధరాత్రివేళ క్రిష్ణయ్య.


"ఆఁ! ఆఁ!! వస్తున్నాబాబూ! వస్తున్నా.!" బదులుపల్కుతూ వచ్చి తలుపులు తీసింది రంగమ్మ.

"ఆఁ! మీరా కిట్టయ్యబాబూ! ఇంత రేతిరికాడ వచ్చారేంటి బాబూ!" ప్రశ్నించిందామె.

"ఇప్పుడు నీకెలా చెప్పాలోకూడా నాకు తోచటం


ఏమా శ్రీమతి సలహాకు
శ్రీమాన్ ... తక్కువ విలువ ఇవ్వకండి.
ఆమెకు సమయముయొక్క
విలువ తెలుసు.

ఏమండీ! అశోక్ స్టోర్స్‌కు వెళ్దాం.
అక్కడ ఎల్లప్పుడు సరిక్రొత్త రకముల పట్టుచీరెలు, ఇతర వస్త్రములు లభిస్తాయి. అదికాక కరెక్టు ధరలకు విక్ర యిస్తారు. మనం సెలెక్టు చేసిన చీరెలకు సరిపోవు మ్యాచింగు లంగాలు, జాకెట్ పీసెస్, ఫాల్సుకూడా వారి వద్దనే లభిస్తాయి. అందువల్ల మనకు టైముకూడా వృధా అవదు. మరియు కారు పార్కింగ్ చేయటానికి అక్కడ స్థలముకూడా వుంది.



అవునూ! నేనుకూడా వింటుంటాను! చాలామంది
నా స్నేహితులు అశోక్ స్టోర్స్‌లో
కొంటుంటారు! అని.
ఫోను : 76537 బీసెంటు రోడ్డు, విజయవాడ-2.

లేదు రంగమ్మా. ఈవేళ మధ్యాహ్నం అకస్మాత్తుగా మీ యమ్మగారు ఈ లోకానికి శాశ్వతంగా దూరమైపోయిందమ్మా. మిగిలిపోయిన ఈ మగ నలుసును ఎలా పెంచాలో కూడా నాకు తోచక తిన్నగా ఇలా తీసుకొచ్చాను. ఏదేలాగున్నా నీవు మాత్రం ఇక కాదనక వీణ్ణి పెంచి పెద్ద జేయాలి తల్లీ. అయినా నీ ఋణం మాత్రం వృధాగా పోనివ్వనమ్మా - వృధాగా పోనివ్వను" అంటూ తనచేతులమీదనున్న ఆ పదికొండురోజుల నెత్తురుకందును రంగమ్మ చేతులో పెట్టి మరీ ఆ చీకటిలో కలిసిపోయాడు క్రిష్ణయ్య.

* * *

"బాబును గురించి మీరేం బెంగపెట్టుకోకండి కిట్టయ్యగారూ. భూశారా గుమ్మడిపండులా ఎలా వున్నాడో. జగన్నాధమని పేరుకూడా పెట్టేశామండీ" అంటూ చెప్పిందో రోజు కుమారుణ్ణి చూచేందుకై వచ్చిన క్రిష్ణయ్యతో దాది రంగమ్మ.

ఇలాగే ఐదు సంవత్సరాలకాలం తన దగ్గరే వుంచుకొని కంటికి రెప్పలా చూసుకొంటూ పెంచి పెద్దజేసిందా మూర్తిమణి.

అప్పటికి అమాంతం ఆరేళ్ళ కాలగర్భంలో కలిసిపోయాయి. ఇక విధిలేక ఇంటిపనులు చక్కబెట్టుకునేందుకై ద్వితీయ వివాహం చేసుకున్నాడు క్రిష్ణయ్య. కడుపు ఎండిన మాణిక్యమ్మకు కూడా మగనలుసు కలిగాడు. ఈ కుర్రాడికి విశ్వనాధమనే పేరెట్టుకున్నారా దంపతులు. జగన్నాథానికేలోటూ లేకుండా చక్కగా చూస్తూవచ్చింది సవతితల్లి మాణిక్యమ్మ.

సహవాసదోషాలకు లొంగిపోయిన జగన్నాధం యస్ యస్ యల్. సి. చదువుతోనే తన విద్యా మార్గానికి మంగళగీతం పాడేశాడు. నాన్నగారి పుణ్యమా అని పట్నంలోని ఓ ప్రయివేట్ కంపెనీలో గుమాస్తాగిరిచేస్తూ నాన్నగారు సంపాదించి యిచ్చిన ఓచిన్న ఇంటిలోనే సుభద్రమ్మతో సహా కాపురం పెట్టేశాడు.

కాలం పేదవారిపాల నర్తనడికలా నడుస్తోంది అప్పటికే ఆరేళ్ళకాలం అమాంతం కాలగర్భమనే మహాకడలిలో మిళితమై పోయింది.

"బాబూ విశ్వం! బాగానే చదువుకొంటూన్నావా. బాగా చదువుకొని గతించిన మన తండ్రిగార్కి మంచికీర్తి ప్రతిష్ఠలు తీసుకరావాలి తమ్ముడూ" అంటూ పలుకరించాడు జగన్నాథం.

"అలాగే కానివ్వండన్నయ్యా." సమాధాన మిచ్చాడా సోదరుడు.

"అం: అన్నట్టు మాటల వరుసలో మరచే పోయాను. ఇంతకూ మీ వదిన నిన్ను బాగానే చూసుకొంటోందా బాబూ"?

"అదేంటన్నయ్యా! అలాగంటారు. వదిన నిజంగా తల్లిని మించిన తల్లి. నేనిక ఎన్నిజన్మ లెత్తినా ఇట్లాంటివదిననూ."మీలాంటి అన్నయ్యనూ పొందలేనని నా విశ్వాసం. నిజం చెప్పాలంటే మన శ్రీపతి కన్నా మిన్నగా చూసుకొంటోంది నన్ను. మీరు తిన్నా తినకపోయినా కుండలో కలిగిందేదో నాకు మాత్రం తినబెట్టి ఆమె పస్తులు పడుకున్న రోజులంటూ లేక పోలేదు తల్లిలాంటి వదినమ్మ మీద నేనేం చెప్పుకో లేనన్నయ్యా" అంటూ గోడనానుకొని వినయంగా నించున్న విశ్వం తన ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష అయిపోయిన మరుదినాన పలికాడు.

* * *

అరుణ కిరణాలు అనంత విశ్వంపై ఇంకా అప్పుడప్పుడే తమ ప్రభావాన్ని చూపేందుకు ప్రయత్నం చేస్తూన్నాయి.

"ఏమేవ్! ఈ వేళ చాలా సంతోషకరమయిన వార్త. మన విశ్వం ఎస్. ఎస్. ఎల్. సి పాసయ్యాడు చూశావా!" అంటూ ఆవేళ దినపత్రిక లోని 38037 నెంబరును మరి మరీ చూస్తూ చాల సంబరంగా చెప్పాడు జగన్నాథం.

"చాల సంతోషమండీ అయితే ఇక త్వరలోనే ఎక్కడేనా ప్రయివేటు కంపెనీలో గుమాస్తాగిరికి చేర్చామంటే వేణ్ణీళ్ళకు చన్నీళ్ళు తోడన్నట్టు అత్తారికి కాస్త అసరాగ వుంటాడు" అని చెప్పింది సుభద్రమ్మ.

"చాల్లే వదినమ్మా! అప్పుడే నాకు ఉద్యోగం గిద్యోగం అంటూన్నావ్. నాకింకా పై చదువులు చదువుకోవాలని ఆశగావుంది తెలుసా!" బుంగమూతి పెట్టి పలుకుతూ జవాబుకై వదినమ్మ ముఖం కేసి తదేకంగా చూశాడా మరిదిగారు.

"ఏ యిష్టం బాబూ మణుగు మల్లెపూల అప్పుల్లో కేయిమల్లెల అప్పుకూడా ఓఅప్పేనా! అన్నారట వెనుకటి కెవరో. నీవు తప్పక చదివి తీరాల్సిందేనంటే మేము మాత్రం కాదనగలమా విశ్వం" అంది వెన్నలాంటి మెత్తని స్వభావం కల సుభద్రమ్మ.

సంబరంగా ఆ వేళే కాలేజీ సీటుకై అప్లయి చేసేశాడు విశ్వం. సీటొచ్చింది. అట్టు కాలేజీలో అడుగేసింది మొదలు ప్రతియేటా తప్పక పాసవుతూ వచ్చి ఫస్టుక్లాసుతో బి ఎ పూర్తి చేశాడు.

ఎవరాగినా కాలమాగదు తనంతట తాను దొర్లి పోతూనే వుంటుంది. మంచి మార్కులతో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కూడా పూర్తి చేసిన విశ్వనాథానికి తన నాన్నగారు పనిచేసిన రివిన్యూ డిపార్టుమెంటులోనే హెడ్ గుమాస్తాగా ఉద్యోగం ఖాయమయింది.

చూస్తూండగానే కొన్నేళ్ళు కాలప్రవాహంలో కొట్టుకపోతూ కనుమరుగై పోయాయి. ఆ వేళ తమ్ముడిగారి దగ్గర్నుంచీ ఉత్తరం వచ్చింది. చదవటానికై సంబరంగా ఓపెన్ చేసి చూశాడు జగన్నాథం.

గౌరవశ్రీ అన్నయ్యకు; కుంII సౌII వదినగార్కి మీ విశ్వం చేయు అనంత నమస్సులు.

అత్యానందకరమయిన ఈ శుభవార్తను ఈ వేళ మీకు తెలియజేసేందుకు కడు సంతోషిస్తున్నాను కూడ. నిన్నటి దినమే నన్ను రంగాపురానికి తహశీల్‌దార్‌గా ప్రమోషనుపై బదిలీ చేసినట్టు ఉత్తర్వులు చేతికందాయి. నేడు నేనింతవాడ నయ్యానంటె అవాడు మీరు నాపై వెదజల్లినచల్లని చూపే ఇందుకు కారణమని నేను తెలుపుకొనుటకై కడు గర్విస్తున్నాను. అన్నయ్యా! జన్మ జన్మలకూ మీ మేలు నేనిక మరువలేనంటే నమ్మండి.

ఇకపోతే బోల్డన్ని సంబంధాలు కూడా వస్తున్నాయి. మీరు సరేనంటే త్వరలోనే మీ యాశీస్సులతో ఓ ఇంటివాణ్ణి కాదలచాను.

మీ బదులుకై వేయికనులతో నిరీక్షించే మీ ప్రియమైన తమ్ముడు!

విశ్వం.

కళ్యాణబలం కలసొచ్చి సంబంధాలు కుదిరాయి. పచ్చని కళ్యాణమంటపంలో వివాహం వైభవోపేతంగా జరిగిపోయింది. నిర్మలకూ, విశ్వనాధానికి జంట చాల చక్కగా కుదిరిందనుకున్నారందరూ. వచ్చిన వరకట్నం డబ్బులతోనే మాంచి బంగళాలాంటి ఇల్లు కట్టించుకుని కాపురం పెట్టాడు రంగాపురంలో. ఆ నూతన దంపతులకు కాలం మహదానందంగా జరిగిపోతోంది

అవును నిజమేమరి. కలవారిపాలిట కాలం వెన్నముద్దమీద పదునైన కవిలా అతి సునాయాసంగా కదలిపోతూంటె కడుపేదలపాలిట పల్లేరు కాయల పరుపుపైద పాదరక్షలు లేకుండా పయనించినట్టుగా వుంటుంది

"ఏమండీ! ఏవస్తువుకొనాలన్నా ధరలు ఆకాశమంటిపోతున్నాయి. ఇక మనలాంటి పేదల జీవితాలు గడవాలంటే చాలకష్టం. మన జీతంమాస్తే చాల తక్కువ. రోజురోజుకీ బాకీలమ్మాత్రం బాగా పెరిగిపోతూన్నాయి. ఎటుచూచినా విపరీతమయిన అప్పులపాలయి పోయాం. వడ్డీల భుజంగింగడు ఎప్పుడో ముప్పుతెచ్చిపెట్టి మనకొంపలు ముంచుతాడోనని నాకేమో చాల భయంగావుంది. ఇన్ని బాధలిలావుండగా రేపు నెల మనబాబును ఏడవ తరగతిలో చేర్చాలి. కనీసం వాడికయినా కాస్తో కూస్తో చదువు చెప్పించకపోతే ఎలా చెప్పండి." పళ్ళెంలోనికి చింతకాయపచ్చడి వడ్డిస్తూ బాధగా పల్కింది సుభద్రమ్మ.

"అయితే ఇప్పుడు నన్నేం చేయమంటావ్ సుభద్రా?" తనూ బాధగాప్రశ్నించాడు జగన్నాధం.

"మీరలా కోప్పడితే నేనేం చెప్పగలనండీ. ఎట్టాగూ మని ప్రక్క వూళ్ళోనేగా మన విశ్వనాథం పని చేస్తోందేది? మనబ్బాయిని తీసికెళ్ళి చదువు కొనేందు కక్కడే వదిలేస్తే వద్దంటాడా ఏంటి!" అందావిడ

అయితే సరి రేపే వెళ్ళి మనబాబును తమ్ముని దగ్గరే వదలిపెట్టి వస్తా" నంటూ కంచంలోనే చేయి కడుక్కొని మెల్లిగా లేచిపోయాడు జగన్నాథం.

మరుదినం ఉదయాన్నే లేచి కుమారుణ్ణి కూడా తనవెంటతీసికొని రంగాపురానికి పయనమయ్యాడు.

"ఒరేయ్ శ్రీపతీ! చూశావ్రా? మీ బాబాయ్ బంగళాలాంటి ఎంత పెద్ద యిల్లు కట్టించుకున్నాడో! అదృష్టమంటే నిజంగా వాడిదేనని చెప్పుకోవాల్రా!" అని కుమారునికి చెప్పుతూ సంబరంగా మెయిన్‌గేటుగుండా లోనికి పోబొయ్యాడు జగన్నాథం.

"ఓ అయ్యలూ! గేం కావాలయ్యా! చెప్ప కుండా పెయ్యకుండా గట్లా దూసకబో బట్టింద్రూ! దొరగిట్ట సూసిందంటె గింకేమేనా వుందాంటి! ఇంతకూ దొరనన్ను గిడ గేంటికి పెట్టించమకున్నా రయ్యలూ?" గోడకానుకొని చెట్టు పీడక్రింద లంగరు చుట్ట కాల్చుకొంటున్న మైసయ్య జాత

ప్రశ్నించాడు.

"క్షమించు తాతా! తెలియక చేశాను. ఇంతకూ లోపల విశ్వనాథంగారున్నారా తాతా!" ఎంతో వినయంగా వినపడీ వినపడనట్టు అతి దీనంగా అడిగాడు జగన్నాథం.

"దొరైతే వుండుగా ఏగేమి చేస్తుందో లోపి కెలి సూసొత్తా సుండు" అంటూ చెప్పివెళ్ళిన ఆ భృత్యుడు తిరిగి వస్తూ "గాయనిప్పుడే భోజనానికి వెళ్ళిందట. అచ్చేదాకా కాసేపా చెట్టు సాయలోనే కోసాయ్యా" అంటూ ఆజ్ఞాపించాడు.

"మైనయ్యా! ఎవర్రా నా కోసం వచ్చారన్నావ్? తహశీల్దారి విశ్వనాథంగారి కంఠం ఖంగుమంటూ కంచులా మ్రోగింది.

మనూరికెల్లి వచ్చిండ్రంట దొరా! గాయన పేరు జగన్నాథమని చెప్పిండు." భృత్యుడు బదులిచ్చాడు.

అయితే అతన్నిలా రమ్మను" ఆజ్ఞాపించాడు విశ్వం

"అవ్వ! లోపికంట ఎల్లండయ్యలూ అంటూండగానే తన అతుకుల బతుకు బైట పడుతుందేమోననే భయంతో భుజంమీద చొక్కాకు వేసిన అతుకులు కనబడకుండా తన రంగుమాసిన టవల్‌తో కప్పుకొంటూ చివరిసారిగా రెండు భుజాలకేసి అతి జాగ్రత్తగా ఓమారు చూసుకొంటూ కొమారు నోట్లో పెట్టుకుని భయంగా లోనికెళ్ళాడు జగన్నాథం అన్న తమ్ముని దర్శనార్థం

"ఓహో! మీరా...! కూర్చోండి" సోఫాలో కూర్చున్న విశ్వం నేలమీది చాపనుచూపిస్తూ పలకరించాడు.

"ఏం బాబూ! అంతా కులాసాయేనా?" వినయంగా చిరునవ్వుతో ప్రశ్నించాడు నేలమీది చాపమీదే కూర్చునేందుకు సిద్ధపడుతూన్న జగన్నాథం

ఆఁ! ఏం కులాసాలేద్దూ" నిర్లక్ష్యంగా సమాధానమిస్తూ "ఇంతకూ తమరేంపనుండి వచ్చారిక్కడికి?" ముఖం చిట్లించుకొంటూ ప్రశ్నించాడు. తహశీల్దార్ విశ్వం.

"ఏమని చెప్పాలి బాబూ! నా సంసారంలోని సారం నీకు తెలియనిదేమీ లేదు. ఎటుచూసినా తలకుమించిన అప్పుల్లో చిక్కిపోయాను. దీనికి తోడుగ పెద్దాడు ఏడవ తరగతికి వచ్చాడు. కనీసం వాణ్ని చదివించేందుకు కూడా నా చేతనవటం లేదు తమ్ముడిగా నీవయినా నా మీద అభిమానం చూపెడుతూ మన బాబును కనీసం ఏ ఎస్. ఎస్. ఎల్. సి. దాకానైనా చదివించావంటే కేవలం వాడి జీవితానికే కాకుండా నా జీవితానికి కూడా నిలుపోసిన వాడివవుతావు" అని చెబుతూ భగవాన్! నా కెంతటి నీచస్థితిని తీసుకొచ్చావు స్వామి అని మనసులోనే అనుకొంటూ లోలోన కుమిలిపోయాడు. అప్రయత్నంగా వచ్చే అశ్రుజలాలను అక్కడికక్కడే కళ్ళల్లోనే ఇంకిపోయేలా చేసుకొని. "మీ వదినమ్మ కూడా ఈ కుర్రాణ్ని నీ దగ్గరే వదిలిపెట్టి రమ్మంది బాబూ " చాల బాధగా పలికాడు జగన్నాథం విశ్వంతో.

"ఇచ్చేవాడినిమాస్తే చచ్చేవాడుకూడా లేచొస్తాడన్నట్టు చెప్పకేంలెండి. అసలు నాకు పిల్లలంటేనే అనంత అసహ్యం. ఇకపోతే దానికసలే వొంట్లో

# రత్నాలరాసులు

## నడిచిన నక్షత్రం

వేయి గులకరాళ్ళ మధ్య ఒక్క విలువగల రాయి ఉంటే విజ్ఞులకది వెంటనే కనబడుతుంది. విలువ తెలిసిన వాడు దాన్ని వినియోగించుకుంటాడు. దాదాపు రెండు వేల సంవత్సరాల క్రితం ప్రపంచ చరిత్రలో జరిగిన ఒక సంఘటన ఆ సత్యాన్ని చక్కచ్చిగా నిరూపిస్తుంది. కన్ను కొడుతున్నట్లు మెరుస్తున్న కోటానుకోట్ల నక్షత్రాలు, మిన్ను మీదనుండి మన్ను మీదున్న మానవులను చిన్న చిన్నగా నిదుర లేపుతున్న వేళ. వేదాలు వల్లించుకుంటూ కూర్చున్న ముగ్గురు జ్ఞానులు ఉన్నట్టుండి ఆకాశంవేపు కన్నులెత్తి చూశారు. 'అదిగో...అక్కడే.. ఆ మధ్యన అదే నక్షత్రం.. మిగిలిన వాటికీ దీనికీ ఎంత భేదం?... ఎంత వెలుగు లీనుతోందే? ఇది అది కాదు గదా? ఏదీ, చూద్దాం.' ప్రాచీన గ్రంథాలను వెలికి తెచ్చారు. వెదకి ఆ పుటలను పట్టుకున్నారు. అనుమానం లేదు అదే ఆ తార. మానవుల కళ్యాణం కోసం ప్రాణాలర్పించే రక్షకుడు పుట్టాడని సూచించే తార. మూటా ముల్లె సర్దుకున్నారు. తమ తమ ఒంటెల నధిష్టించారు ఆకాశమార్గాన ఆ తార కదిలింది. ముగ్గురు జ్ఞానుల ఒంటెలు మూపురాలు ఊపుకుంటూ బైలు దేరాయి.

అది నడిచింది. అవి నడిచాయి. అది ఆగింది, అవి ఆగాయి. ఒక రోజు గడిచింది. రోజులు గడిచాయి. తిన్నగా తీరిగ్గా నడిచింది నక్షత్రం. అదే తీరుగా వెళ్ళారు వారు. వెళ్ళి వెళ్ళి తార బెత్లెహేం చేరింది. చేరి ఓ పశువుల పాకమీద ఆగింది. కదలదు, మెదలదు. ఆ యింటిమీద దాని కాంతి ఒరిగింది. జ్ఞానులు ఒంటెలు దిగారు. ఇంటి లోపలకు వెళ్ళి చూశారు. కోటి ప్రభాకరుల ప్రభాసాలను పుణికి పుచ్చుకుని, పశువుల తొట్టిలో ప్రశాంతంగా పడుకున్న క్రీస్తు బాలుడు. ప్రక్కనే కూర్చున్న తల్లి, నిలబడ్డ తండ్రి. జ్ఞానులకు రహస్యం తెలిసిపోయింది. వొస్తూ తమతో తెచ్చుకున్న కానుకల పెట్టెలు తెరిచారు. స్వర్ణము, సాంబ్రాణి, బోళము సమర్పించారు. సాష్టాంగ పడ్డారు. తమ జీవితాలు సార్థకమయాయని సంబరపడ్డారు.

నీతిమంతుడైన మానవుడొకడూ లేక అవినీతి ప్రవాహంలో దారుణంగా కొట్టుకుపోతున్న ప్రపంచానికి ఆనకట్టవేసి ఆదుకోవాలని సంకల్పించి. దేవుడు మానవుడై జన్మించాడు. జన్మకు పూర్వమే ప్రవక్తలకాయన సంకల్పాన్ని తెలియజేశాడు. వాళ్ళు దాన్ని గ్రంథ రూపంగా, సూచనలతోసహా వదిలిపర్చారు. అవి చదివిన జ్ఞానులు ఆ శుభ దినం కోసం ఎదురు తెన్నులు చూశారు. ఆ దినం వచ్చింది. ఆ తార వెలిగింది. నక్షత్రం నడిచింది. అది వారు పసిగట్టి దైవ బాలుడైన ఏసుక్రీస్తును దర్శించి తమ జన్మలను సార్థకం చేసుకున్నారు. క్రీస్తు జన్మశాలూకు శుభ వార్త మొట్టమొదట, పేద గొల్లలకు దేవదూతలే వివరించి చెప్పారు. విజ్ఞానులకు గోప్యంగా తార ద్వారా తెలియజేయబడింది. ఈ రెండు వర్గాలు మానవ సమాజానికి రెండు కొసలు. ఈ వార్త మానవులందరికీ అవి దాని మూలంగా నిరూపణయింది. ఈ రోజు ఆ వార్త నీ కందింప బడుతోంది నేస్తం. ఆయన జన్మించింది నీ కోసమని గ్రహించి. ఆయనలో నీవు లీనమైపో. ఇరవై శతాబ్దాల ఈ చరిత్ర సత్యాన్ని కొదివి కాలదన్ని చేజేతులా సంతోషాన్ని కరువు చేసుకోకు.

—ఎన్. జయకుమార్రావు, ఎం. ఎ.

ఉచితం ఉచితం ఉచితం

మీ ఇంట్లో కూర్చుని బైబిల్ పరిశోధనమీద చక్కటి సర్టిఫికేటు పొందాలన్నా, బైబిల్‌కి సంబంధించిన అందమైన పుస్తకాలు కావాలన్నా ఒక కార్డుమీద మీ అడ్రస్‌తో స్పష్టంగా వ్రాయండి. పోష్టు ఖర్చులుకూడా మావే.

ఇది అడ్రస్:
ఎస్. జాన్ డేవిడ్
నిరీక్షణ
పోస్టు బాక్సు : 12
చిలకలూరిపేట.(గుంటూరు జిల్లా)

Gospel Message Inserted By
Mr. S. John David, 'NIREEKSHANA', Chilakaluripet, Guntur Dt. (A.P.)

బాగోలేదుకూడ. అసలు మేమే హోటల్‌లోంచి భోజనం తెప్పించుకుని తింటూ నానా బాధలూ పడుతూంటే ఇక మధ్యలో పీడికూడా..." సగం మాటతోనే ఆపేశాడు విశ్వం.

"విందు బందికి చేట బరువా? అన్నట్టు ఈ చిన్న కుర్రాడే మీకు బరువౌతాడా బాబూ? మీరేమన్నా ఇప్పుడు మాత్రం కాదనకండి తమ్ముడూ కాదనకండి. కావలిస్తే మరదలుగార్నిలాపిలుపు తమ్ముడూ. స్వయాన నేనే ఆమెను బ్రతిమిలాడి కుర్రాణ్ణిక్కడే వదిలేలా మాట చేయించుకుని మరీ వెళ్తాను." అన్నాడు పేదరికంతో నలిగిపోతూ కృశించిపోయిన జగన్నాథం.

"అక్కరలేదు. దానికసలే ఆరోగ్యం బాగోలేదు కాస్త విశ్రాంతియైనా తీసికోనివ్వండి. కాదంటే ఇక తప్పుతుందాంట. అబ్బాయినిమాత్రం ఇక వదిలేసి వెళ్ళండి "జేబులోని గోల్డుఫ్లేక్ సిగరెట్ ప్యాకెట్‌ను బయటికితీస్తూ పలికాడు తహశీల్‌దార్ విశ్వనాథం.

తమ్ముడెంతో ఆప్యాయతగా పలుకరిస్తాడుకదా అనే ఆశతో తీయతీయని పగటికలలుగంటూ వెళ్ళాడు జగన్నాథం. కాని అక్కడ జరిగిందంతా అనుకున్నదానికి వ్యతిరేకమే.

కాళ్ళు కడుక్కొని కనీసం గుక్కెడు మంచి నీరేనా త్రాగన్నయ్యా అనే పాపాన పోయాడుగాదా తమ్ముడు. మనసారా మాటాడించేందుకు అవకాశం కూడా కల్గించని తమ్ముణ్ని తలచుకొంటూ తన కళ్ళనిండా నిండుకున్న కన్నీటిని ఎంతో జాగ్రత్తగా ఎవ్వరూ చూడకుండా తుడుచుకున్నాడు. తన పేదరికాన్ని అత్యంతజాగ్రతగా కాపాడుతూ భుజం మీదనేయున్న రంగుమాసిన తువాలుతో.

"అయితే ఇక వెళ్ళొస్తా తమ్ముడూ!" అని చెబుతూ సగానికి సగం బాగా సమసిపోయి కాలి మడమలు భూమిని అత్యానందంగా చుంబించేందు కనుకూలంగా వుండే తన పాత చెప్పుల్ని తొడుక్కొని శీఘ్రంగా ఊరికి తిరుగుముఖం పట్టాడా పిచ్చి జగన్నాథం.

పగలంతా ఆఫీసులో అంతుతెలియని ఫైళ్ళ మధ్య సతమతమై అలసిపోయిన చిన్నతరగతి గుమాస్తాలమల్లే భానుడుకూడా బాగా నీరసించిన వాడయి బాలుల్లాంటి తన వాడియగు కిరణాలను ముడుచుకొంటూ మెల్లిగా పడమట కొండల్లోనికి పయనం కట్టే సమయమది. పక్షులన్నీ, తమ తమ గూళ్ళు చేరుకునే సమయానికి జగన్నాథం కూడా ఇల్లు చేరుకున్నాడు.

"ఏమండీ! మరిదిగారూ, చెల్లెలుగారూ కులాసాయేనా? మీ మరదలుగారితో ఏమేం వంటలు చేయించుకుని తిని వచ్చారేంటి? పోతే మన బాబును జాగ్రత్తగా చూసుకుంటానని అన్నయ్యా! అంటూ ధైర్యం చెప్పాడా మన విశ్వం? ఆఁ! ఎందుకు చూసుకోడండీ. చిన్నతనం నుంచి మనకష్టసుఖాలన్నీ చూస్తూ మన దగ్గరే పెరిగి పెద్దవాడయిన కుర్రాడికి మనం ఇంకోలా చెప్పాలండీ" అంటూ పిచ్చి పిచ్చి ప్రశ్నలు వేస్తూ పిచ్చి పిచ్చిగా తనే సమాధానాలిచ్చుకొంటూ సంబర పడింది పిచ్చి సుభద్రమ్మ.

పాపం! ఆవిడడిగే ప్రతి ప్రశ్నా జగన్నాథానికి గుండెల్లో గుండు సూదులు గుచ్చినట్టుగా జరిగింది. "పాపం! పిచ్చి సుభద్ర. నిజంగా ఎంతటి అమాయకురాలో!" తనలో తాననుకున్నాడు.

"అన్నట్టు అడగటమే మరచాను. ఇంతకూ నీవీ వేళ భోజనం చేశావా? లేక క్షేత్రమేనా?" అన్నాడు జగన్నాథం.

వారి దారిద్ర్యానికి నాంది పల్కుతూ పొయిలోని పిల్లి వెంటనే "మ్యావ్!" మంది.

* * *

ఇలాగే ఓ పూట తిన్నా తినకపోయినా నాలుగు మాసాలు మాత్రం అమాంతం కాలగర్భంలో కరిగిపోయాయి.

"జగన్నాథం! జగన్నాథం!" బయట నుంచి తలుపులు తడుతూ పిలిచా రెవరో.

"ఏం కావాలి బాబూ?" తలుపులు తీస్తూ వెంటనే ప్రశ్నించాడు జగన్నాథం.

"జగన్నాథంగారు మీ రేనా?" బదులు ప్రశ్న వేశాడా వచ్చిన వ్యక్తి.

"అవునండీ! జగన్నాథాన్ని నేనే ఏం కావాలి?"

"అయితే ఈ సమను మీద మీ సంతకం పెట్టండి. లోగడ మీ తమ్ముని చదువు సంధ్యల కోసం భుజంగంగారివద్ద మీరు చేసిన బాకీ తాలూకు విషయంలో మీ రిందాకా ఏమీ చెల్లించ నందుకు కోర్టులో దాఖలుచేశారా భుజంగం వచ్చే బుధవారం సాయంకాలంలోగా అసలు వాయిదాలతో సహా బాకీమొత్తంచెల్లించలేకపోతే ఇప్పుడు మీరుంటున్న యీ ఇంటిని కోర్టువారు వేలం వేయబోతున్నారు" అంటూ నింపాదిగా చెప్పి తలపాగా తీస్తూ తన బట్టతలను గోక్కున్నాడా వచ్చిన కోర్టు వ్యక్తి.

వెంటనే నిలువెల్లా తేళ్లూ, జెర్రెలూ ప్రాకినట్టయింది జగన్నాథం దంపతులకు. సంతకంచేసి సమనందుకున్నాడు.

భగవాన్ ఏమిటీ విషమపరీక్ష లోలోన బాల బాధపడుతూ "ఏమండీ! ఒంట్లో నా కెల్లాగో వుందండీ." కన్నీరు తుడుచుకొంటూ పల్కింది సుభద్రమ్మ.

"బాధపడకు సుభద్రా! రేపోమాపో తమ్ముడి దగ్గరకెళ్ళి ఎల్లాగయినా అతని కాళ్ళో కడుపోపట్టి తప్పక డబ్బుతెచ్చి ఆ భుజంగంగాడికి కట్టేఏర్పాటు చేద్దాం" అన్నాడా జగన్నాథం.

ఇంటి ముంగిట గేటు దగ్గరే జాగ్రత్తగా కూర్చున్న మైసయ్య తాతతో, "లోపల దొరగారున్నారా తాతా?" ముఖం మీదినుంచి కారిపోతున్న చెమట బిందువుల్ని తుడుచుకొంటూ ఎంతో వినయంగా అడిగాడు జగన్నాథం.

"ఆఁ వుండారు. గేంకావాలయ్యా?" అడిగాడా భృత్యుడు.

"కాస్త పిలుస్తావా నాయనా?" అప్రయత్నంగా వచ్చే పేద కన్నీటిని ఆపుకొంటూ హీనస్వరంతో అడిగాడు మరలా జగన్నాథం.

మైసయ్యతాత కబురందగానే తహశీల్‌దార్ విశ్వంగారు బయటికొచ్చి "ఓహో! తమరేనా? అప్పుడే వచ్చారేం?" కనుబొమల్ని ముడివేస్తూ కర్కశంగా ప్రశ్నించాడు.

ఏమని సమాధాన మివ్వాలోకూడా తెలియని పిచ్చి జగన్నాథం వెంటనే "కుర్రాడెలాగున్నాడు బాబూ?" చేతులు నలుముకొంటూ అతి దీనంగా అడిగేశాడా తమ్ముణ్ణి.

"వాడికేం విశేషంలా వున్నాడు. కావాలంటే వెళ్ళి చూసుకోవచ్చుగా" విశ్వనాథం పలికాడు.

"వెళ్ళి అని అంటూన్నావు ఎక్కడికెళ్ళి చూసుకోమంటావ్ తమ్ముడూ!" బదులుగాప్రశ్నించా డాయన్నగారు.

"ఊరికి చివరగానున్న పూర్‌బాయ్సు హాస్టల్లోనే వున్నాడు. దయచేసి అక్కడికెళ్ళి చూసుకోండి." చివరిదమ్ముగా పీల్చిన సిగరెట్టును కసిగా నేలకేసి విసరికొడుతూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడా తహశీల్‌దార్.

"ఆఁ! ఎంతమాటన్నావ్ తమ్ముడూ! కొండంత చిన్నాయనవు నువ్వుండికూడా వాణ్ణిపేద విద్యార్థుల హాస్టల్లో చేర్చానంటున్నావే ఇంకెక్కడా చేర్చేందుకు నీకు తావే లేకపోయిందా బాబూ! కావాలంటే తిన్నగా పైకే చేర్చలేకపోయావా విశ్వం?" అప్పటికప్పుడే ఇక అక్కడ నిలువలేక కుమారుణ్ని చూచేందుకై వెళ్ళిపోయాడు పిచ్చి జగన్నాథం అసలు తావచ్చిన పని ముఖ్యంగా మరచిపోతూ.

మరీ చినిగిపోయిన పాత చొక్కాల వేసుకుని భోజన పంక్తిలో ఏడవ వానిగా కూర్చుని పాత పింగాణి పళ్ళెంలో పడవేసినట్టి ముక్కిపోయిన జొన్నకూటికి ముడిచింతకాయ పచ్చడి తోడుగా నంజుకొంటూ ఎంతో బాధగా తింటూన్న కుమారుణ్ని చూడగానే శ్రావణమేఘాలు వర్షించినట్టు అప్రయత్నంగా అతని కళ్ళవెంట వెచ్చని నీరు కారాయి.

"బాబూ శ్రీపతీ! బాబూ శ్రీపతీ! ఇలారా బాబూ ఇలారా" అంటూ కన్నీరు కారుస్తూ పలిచే సరికి ఎళ్ళెంతో సహా సరుపెత్తుకొంటూ వచ్చి "ఎప్పుడొచ్చావ్ నాన్నా? అమ్మ కులాసాగా వుందా? ఎందుకు నాన్నా అలా కన్నీరు కారుస్తూన్నావు?" అంటూ అమాయకంగా కన్నీరుకార్చేశాడా కుర్రాడు కూడ.

బాధపడకు బాబూ ఆ భగవంతుడు నా మీదీ కక్ష ఎందుకు పూనాడో కూడా తెలియదు. ఇక ఏడ్వకు శ్రీపతీ! ఏడ్వకు" అంటూ తన హృదయాని కాబాలుని హత్తుకొని తైల సంస్కారం లేక రాగి రంగుకు మారుగా రేగిపోయిన వాని జుత్తును సవరిస్తూ విపరీతంగా వల వలా ఏడ్చేశాడు దుఃఖాన్ని ఆపుకోలేని జగన్నాథం.

వెంటనే కుర్రాణ్ని హాస్టలునుంచీ డిశ్చార్జి చేయించుకొని మెల్లిగా నడుచుకొంటూ ఊరిముఖం పట్టారా తండ్రీకొడుకు లిద్దరూ.

ఇంటిముంగిట గుంపులు గుంపులుగా మూగిన జనావళిని చూచి చూడగానే తనగుండెలమీద పెద్ద పెట్టున ఓ సమ్మెటతో బాదినట్టుగా ఫీలయిపోయిన జగన్నాథం. ఓ నిముషంపాటు అలాగే స్తంభించి పోయాడు.

వడ్డీల భుజంగంగాడి పుణ్యమా అని ఇంటితో పాటు ఇంటిలోని కుండా చట్టీ వగైరాలన్నీ తన

తనుకూలమయిన ధరల్లోనే వేలం పాడేశాడు గంగరాజు.

వున్న కాస్త సరుకు కూడ వీధులపాలయి పోయినందుకు ఎటూ దిక్కు తెలియని సుభద్రమ్మ నెత్తి మీద చీరచెంగేసుకుని ఇంటిముంగిటే వున్న నిలువు రాతి నానుకొని నించోంది.

"అయ్యో!" అనే వారే లేకపోయారా అభాగ్యురాలిని చూచి.

"అయినా ఈ జగన్నాథం గాడెంత పిచ్చివాడయ్యా. ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఈ కాలంలో ఎవరికెవరో. అక్కర తీరేదాకా గింగిరి గంగమ్మా అని పిలవాలన్నట్టు తన చదువు సంధ్యలు పూర్తయేదాకా అన్నయ్యా! వదినమ్మా! అంటూ వెంట తిరుగుతూ బాగా చదువుకుని తను మాత్రం బాగు పడ్డాడు. తీరా సమయ మొచ్చేటప్పటికి తామరాకు మీద నీటి బిందువలే తప్పించుకున్నాడా విశ్వనాథం చూశావా! ఏదో తమ్ముడు ఉద్ధరిస్తాడు కదా అనే ఉద్దేశంతో వాని చదువు సంధ్యల కోసమే మంచీ చెడూ తారతమ్యం తెలియకుండా కొంతంత అప్పులు చేసి విలువ నీడకూడా లేకుండా చివరికి వెడిపోయిందే వరూంట" పరంధామయ్యగారితో ఓ చిన్న లెక్చరు దంచేస్తున్న ఆవారిగారి పలుకులు చెవికి ములుకులై గుచ్చుకున్నాయా జగన్నాధం దంపతులకు.

ఇక గత్యంతరంలేక ఆవేళ రాత్రికి తల దాచుకొనేందుకై ఊరిచివరనున్న శరభయ్యా సత్రం చేరుకున్నారా దంపతులు తమ బాబు శ్రీపతితో సహా.

ఊహలకా అప్పటికి దరిదాపు పన్నెండు గంటల కాలమై వుంటుంది. ఊరి బయట శ్మశానంలోని గోమాయువులు వికరీతంగా ఒకే శ్రుతిలో ఆలాపనలు సాగిస్తూనే వున్నవి.

కాస్త మిగిలివున్న అస్తమయ చంద్రుడి వెలుగును కూడా వికృతంగా ఆకలిగొన్నవాడు అన్నపు కబళాలను కబళించినట్టుగా కబళిస్తూవచ్చాయి కారు మబ్బులు. నింగినంతా కాకిరెక్క వ్రేలాడదీసినట్టయి పోయింది, ఫెళ ఫెళమనే ఉరుముల శబ్దానికి తోడుగా తళుక్కున మెరుస్తూ వున్నాయి తీగె మెరుపులు. వర్షం కుండ పోతగా కురియనారంభించింది. గాలి దేవుని తాకిడికి తాళలేని వారై ఓ మూలగా మరీ ఒదిగి బాగా నిద్రిస్తోన్నారిద్దరు దంపతులు తమ బాబుతో కూడ.

తెల్లారే సరికి వారి నల్లాగే శాశ్వతంగా వొదిలించేశిందాలయకర్త అందుకు కారణం కుంభవృష్టికి తాళలేక కుప్పగా కూలిపోయిన శరభయ్యా సత్రమే.

★

# విశేషాలు సశేషాలు

## వృషభ ప్రవేశం

బెల్జియం పార్లమెంటులో ఈ మధ్య ఓ వింత సంఘటన జరిగింది. ఇటీవల ఏర్పడిన నూతన ప్రభుత్వం పార్లమెంటులో విధాన ప్రకటన చేస్తూండగా పార్లమెంట్ హాల్లోకి ఓ ఎద్దు రంకెలు వేస్తూ వచ్చి సభాకార్యక్రమాలకు అంతరాయం కలిగించింది. ఎద్దు రంకెలు వేస్తూ లోపలికి రాగానే ప్రకటన చదువుతున్న మంత్రి అవాక్కయి పోయాడు. ఇంతకీ ఈ ఎద్దు పొరపాటున హాల్లోకి రాలేదుట. ఈ ప్రభుత్వ వ్యవసాయ విధానాలను నిరసనగా బెల్జియం రైతులు ఈ ఎద్దును పార్లమెంటు హాల్లోకి తరిమారట. బావుంది ప్రొటెస్ట్ బుల్ స్టైయిల్ అన్నమాట.

## చింపాంజీల కళాఖండాలు

అమెరికాలోని అట్లాంటా మెమోరియల్ ఆర్ట్ కేంద్రంలో ఈమధ్య చింపాంజీల కళాఖండాల ప్రదర్శన జరిగింది. దీనిని జంతుప్రదర్శనశాల ఏర్పాటు చేసింది. ఈ చింపాంజీలకు అతి స్వల్ప కాలంలో పెయింటింగ్ గీయడం నేర్పారట. చాలా నైపుణ్యంగల చింపాంజీలు గీసిన కొన్ని అత్యుత్తమ కళాఖండాలను ప్రదర్శనలో ఏర్పాటు చేశారట. ఆ తరువాత వీటిని వేలం వేయడం జరుగుతుందని జంతుప్రదర్శన నిర్వాహకులు ప్రకటించారట. దీనితో అసలు ఆర్టిస్టులకు గిరాకీ తగ్గడం ఖాయం.

## "గతించిన రోజులు"

భారతదేశం గురించిన అమెరికన్ గైడ్ పుస్తకాల్లో ఇలా వుందట. "విచారకరమైన అంశం ఏమంటే పూర్వపు పోర్చుగీసు కాలనీ అయిన గోవాలో ప్రస్తుతం విస్కీ దొరకడం దుర్లభం. అంతకన్నా దురదృష్టమైన అంశమేమిటంటే, గోవా వీధులనుంచి వ్యభిచారిణులంతా అదృశ్యమై పోయారు."

## "తినేవాళ్ళూ - ఆర్పేవాళ్ళూ"

లండన్‌లోవున్న మిస్ బర్ట్‌కి జాక్ బెల్‌కాంప్‌కి ఈ మధ్య పెళ్ళి అయింది. ఈ పెళ్ళితో వీళ్ళు లండన్‌లో ఎంతో ప్రముఖులయ్యారు. వీళ్ళు ఇంత పేరు సంపాదించడానికి కారణం, మిస్ బర్ట్ నిప్పులు తింటుంది. ఇలా అనేక ప్రదర్శనలు ఇచ్చిందట లండన్‌లో. జాక్ అగ్నిమాపక దళంలో పనిచేస్తాడట. ఈమె ప్రదర్శనలు ఇచ్చినప్పుడల్లా ఆ థియేటర్ వద్ద జాక్‌కి డ్యూటీ పడుతుందట!

## "హృదయ వైశాల్యం"

దక్షిణాఫ్రికా జాత్యహంకార ప్రభుత్వం నీగ్రోల పట్ల తన విధానాన్ని కొంత సడలించిందట. "ఆకర్షణీయంగా" కనిపించే ఆఫ్రికన్ యువతులు ప్రస్తుతం సినిమాహాళ్ళలో ప్రేక్షకులకు సీట్లు చూపించే వాళ్ళుగా పనిచేయవచ్చునట. కానీ ఒక్క షరతు, ఖాళీగావున్న సీట్లలో మాత్రం కూర్చోకూడదట. జాత్యహంకార ప్రభుత్వానికి ఎంత "హృదయ వైశాల్యమో!"

## బాతుల ప్రమాదం

ఫ్రాన్స్‌లో కొన్ని ప్రాంతాలు వున్నాయి. అక్కడ వన్యమృగాలు, పెంపుడు జంతువులు కలిసి జీవిస్తాయట. ఇది ఎంతోమందిని ఆకర్షిస్తోందట. అక్కడ వన్యమృగాలవల్ల ఏ మాత్రం ప్రమాదం లేదు. మహా అయితే పెద్దపులులో, సింహాలో కార్ల పెయింటు గీకుతాయట. కాని ఒంటెలు కాళ్ళతో తన్నుతున్నాయట. అక్కడి పక్షులుకూడా చాలా ప్రమాదకరమైనవేనట. ఒక నిప్పుకోడి ఒకఆవిడ మెళ్లో బంగారునెక్లేస్ లాక్కొని గుటుక్కున మింగేసిందట. అన్నింటికన్నా ప్రమాదకరమైనవి బాతులట. చూడవచ్చినవాళ్ళ దుస్తుల్ని కావాలని చేసినట్టుగా పాడుచేస్తాయట. అంతా బురద బురదచేస్తాయట. కొంతమందికి వళ్ళుమండి జంతుప్రదర్శన నిర్వాహకులపై దావేవేస్తున్నారట

✈